ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 01.02.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత ఆర్థిక ప్రయాణం 7 శాతం వృద్ధితో స్థిరంగా సాగుతోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ అన్నారు. ఈరోజు పార్లమెంట్ లో మంత్రి వరుసగా తొమ్మిదవ సారి ఆర్థిక బడ్జెట్ ను ప్రవేశపెట్టారు.

2. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు దేశం వేగంగా ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

3. దేశం ఎదుర్కొంటున్న అనేక ఆర్థిక , సామాజిక, రాజకీయ సవాళ్లకు ఈ బడ్జెట్ ఒక్క పరిష్కారాన్నీ కూడా అందించడం లేదని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది.

4. ఐసీసీ పురుషుల అండర్ –19 వన్డే క్రికెట్ ప్రపంచ కప్‌లో భారత్ , పాకిస్థాన్ కు 253 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది.

**నిర్మల – బడ్జెట్**

భారత ఆర్థిక ప్రయాణం 7 శాతం వృద్ధితో స్థిరంగా సాగుతోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ అన్నారు. ఈరోజు పార్లమెంట్ లో మంత్రి వరుసగా తొమ్మిదవ సారి ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. దాదాపు 80 నిమిషాలకు పైగా సాగిన ప్రసంగంలో మంత్రి మాట్లాడుతూ... వికసిత్ భారత్ లో భాగంగా యువత ఆకాంక్షలకు అద్దం పట్టేలా ఈ బడ్జెట్ ను తీసుకొచ్చామని, పేదలు బలహీన వర్గాలు, దళితులు, ఆదివాసీల అభివృద్ధి కోసం కేంద్ర

ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఆర్థిక వృద్ధి వేగవంతం చేయడం , ప్రజల సామర్థ్యాన్ని పెంపొందించడం , అందరికీ సౌకర్యాలు, అవకాశాలు కల్పించడమే ఈ బడ్జెట్ మూడు కర్తవ్యాలని చెప్పారు.

**S/B - FM-ON-VIKSIT-BHARAT**

ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టం , సరళతరం చేసిన ఫారాలు అందుబాటులోకి వస్తాయని, సామాన్యులు సైతం ఫైల్ చేసేలా మార్పులు చేపట్టామని మంత్రి చెప్పారు. సవరించిన పన్ను రిటర్నుల దాఖలు గడువును డిసెంబర్ 31 నుంచి మార్చి 31 వరకు పొడిగించామన్నారు.

రహదారి ప్రమాదాల పరిహారం వడ్డీపై పన్ను తొల గించామన్నారు. చదువులు , వైద్యంపై టీడీఎస్ 5 నుంచి 2 శాతానికి తగ్గించడంతో పాటు చిన్న పన్ను చెల్లింపుదారుల కోసం ప్రత్యేక పథకం తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఫార్మా విద్య , పరిశోధనకు జాతీయ స్థాయిలో కొత్త విద్యాసంస్థలు ఏర్పాటు చేయబోతున్నామని , దేశీ సెమీ కండక్టర్ రంగం అభివృద్ధి కోసం ఇండియా సెమీ కండక్టర్ మిషన్ 2.0 తీసుకొస్తున్నామని, దీని కోసం 40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

NSD

**UNION MINSTERS REX- BUDGET: PM- BUDGET EARLY**:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కేంద్ర బడ్జెట్ 2026–27ను ప్రశంసిస్తూ, దీనిని చారిత్రాత్మకమైన బడ్జెట్‌గా అభివర్ణించారు. వీడియో సందేశంలో మాట్లాడుతూ మోదీ... 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధన దిశగా దేశ ప్రయాణానికి ఈ బడ్జెట్ పునాదిగా నిలుస్తుందని అన్నారు.

BYTE ... MODI

పలువురు కేంద్ర మంత్రులు కూడా బడ్జెట్ పట్ల హర్షం ప్రకటించారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ... 2026–27 బడ్జెట్ ను దేశ పౌరుల భావోద్వేగాలు , ఆశలను నెరవేర్చే బడ్జెట్‌గా అభివర్ణించారు.

BYTE ... రాజ్ నాథ్ సింగ్

కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కేంద్ర బడ్జెట్ 2026 –27ను దేశ సమగ్ర అభివృద్ధికి, వికసిత్ భారత్ నిర్మాణానికి బలమైన పునాదిగా పేర్కొన్నారు.

BYTE ... అశ్విని వైష్ణవ్

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు మాట్లాడుతూ... ఈ బడ్జెట్ రాజకీయ బడ్జెట్ కాదని, వికసిత్ భారత్ కోసం స్పష్టమైన దృష్టితో రూపొందించిందని అన్నారు.

BYTE ... కిరెన్ రిజిజు

**NSD**

**CONGRESS BUDGET-REAX**

2026–27 కేంద్ర బడ్జెట్ పై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. మన దేశం ఎదుర్కొంటున్న అనేక ఆర్థిక , సామాజిక, రాజకీయ సవాళ్లకు ఈ బడ్జెట్ ఒక్క పరిష్కారాన్నీ కూడా అందించడం లేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించా రు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడుతూ ... నిరుద్యోగ యువత, వెనకబడి పోతున్న తయారీ రంగం , పెట్టుబడిదారులు మూలధనాన్ని వెనక్కి తీసుకోవడం , అలాగే సంక్షోభంలో ఉన్న రైతులు వంటి అనేక కీలక అంశాలను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.

**NSD**

**EVE. PM-PUNJAB VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు జలంధర్ లోని డేరా సచ్‌ఖండ్ బల్లాన్‌లో సంత్ గురు రవిదాస్ జీ 649వ జ యంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ

సంత్ నిరంజన్ దాస్ , శిష్యులు మోదీకి స్వాగతం పలికారు. డేరాకు చేరుకున్న అనంతరం ప్రధానమంత్రి ఆదంపూర్ విమానాశ్రయానికి శ్రీ గురు రవిదాస్ మహారాజ్ జీ విమానాశ్రయం , ఆదంపూర్ అనే కొత్త పేరును ప్రకటించారు. అలాగే లుధియానాలోని హల్వారా విమానాశ్రయ టెర్మినల్ భవనాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈరోజు పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ గురించి మాట్లాడుతూ , పంజాబ్‌తో పాటు దేశవ్యాప్తంగా పరిశ్రమలు , సూక్ష్మ , చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ రూపొందించినట్టు చెప్పారు. భారత్–యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పంజాబ్‌కు చెందిన హోసియరీ, క్రీడా సామగ్రి , తదితర పరిశ్రమలకు కొత్త మార్కెట్లను తెరుస్తుందని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా నాణ్యమైన దేశీయ ఉత్పత్తులను తయారు చేయాలని పారిశ్రామికవేత్తలకు మోదీ పిలుపునిచ్చారు.

**NSD**

**EVE. U-19 CRICKET - IND VS PAK-TARGET**

ఐసీసీ పురుషుల అండర్ –19 వన్డే క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా జింబాబ్వే , బులావాయో లోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరు గుతున్న సూపర్ సిక్స్ మ్యాచ్‌లో భారత్ , పాకిస్థాన్‌కు 253 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ 49.5 ఓవర్లలో 252 పరుగులకు ఆలౌట్ అయింది. వేదాంత్ త్రివేది 68 పరుగులతో భారత్ తరఫున అత్యధిక స్కోరు సాధించారు. అనంతరం 253 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ కడపటి వార్తలు అందే సమయానికి 19 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 93 పరుగులు చేసింది.

**NSD**

**REV. EVE. TENNIS-AUSTRALIAN OPEN**

ఈరోజు రాడ్ లేవర్ అరేనాలో జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ సింగిల్స్ ఫైనల్ లో సెర్బియా ఆటగాడు నొవాక్ జకోవిచ్ పై - స్పెయిన్ ఆటగాడు అల్కరాస్ విజయం సాధించా రు. పురుషుల సింగిల్స్ ఫైనల్లో అల్కారాజ్ , జొకోవిచ్‌ను 2-6 , 6-2, 6-3, 7-5 సెట్ల తేడాతో

ఓడించి తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకున్నా రు. జొకోవిచ్ ఇంత వరకు పాల్గొన్న 11 ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్స్ లో తొలిసారి ఓటమి చెందారు.

**NSD**

**DAY IMD-WEATHER**

ఈరోజు అస్సాం , మేఘాలయ, బీహార్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, ఒడిశా, పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కురుస్తుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ బెంగాల్ , సిక్కిం, పశ్చిమ రాజస్థాన్ , పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో కూడా ఇటువంటి పరిస్థితులే నెలకొనే అవకాశం ఉంద ని పేర్కొంది . తూర్పు రాజస్థాన్ , పశ్చిమ మధ్యప్రదేశ్‌లో రాబోయే రెండు మూడు రోజులలో ఉరుములతో కూడిన వడగళ్ల వాన లు కురుస్తాయని తెలిపింది. రాబోయే మూడు రోజులలో వాయువ్య భారతదేశంలోని చాలా ప్రాంతాలలో కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుండి 4 డిగ్రీల సెల్సియస్ వరకు క్రమంగా తగ్గుతాయని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

**GAURAV::KAVITA EP-I 01.02.2026**

**REV. EVE. PM-PUNJAB VISIT**

Prime Minister Narendra Modi has paid obeisance to Sant Guru Ravidas Ji on his 649th Parkash Purv (birth anniversary) at Dera Sachkhand Ballan in Jalandhar today. He was greeted by Padam Shri Sant Niranjan Daas and the disciples.

Our Jalandhar Correspondent reports that earlier after landing at the Dera, Prime Minister unveiled the new name of the Adampur Airport as 'Sri Guru Ravidas Maharaj Ji Airport, Adampur. He has also inaugurated the Terminal Building of Halwara Airport in Ludhiana, virtually. While addressing the gathering at the Dera, he said that the country is moving at a faster pace to achieve the goal of Viksit Bharat by 2047. Speaking about the Union Budget presented today in the Parliament, Mr. Modi said that industries and MSMEs in Punjab and the country have been taken care of. He said the India-EU Free Trade Deal will open up market to Punjab based hosiery, sports and other industries. He called upon the industrialists to make good quality Indian products for the international market to regain the glory of the Nation in this sector as was before the British rule.